# భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఇప్పటికీ ఎప్పటికీ శాంతి

## సంతకాల సంయుక్త ప్రచారోద్యమం

## 2017 జులై 1 నుంచి ఆగష్టు 15 వరకు



దేశ విభజన, స్వాతంత్ర్యం పొంది 70 సంవత్సరాలైనా భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఎన్నో యుద్ధాలు చోటుచేసుకున్నాయి. అనేక మంది విలువైన ప్రాణాలు కోల్పోయారు. దురదృష్టం కొద్దీ ఈ పరిస్థితిని భారత్ పాకిస్థాన్‌లోని అధికార వర్గాలు ఇంకా కొనసాగిస్తున్నాయి. పేద ప్రజలకు అందాల్సిన డబ్బు దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలను కేటాయించిన నిధులను మరిన్ని ఆయుధాల కొనుగోలుకు వెచ్చిస్తున్నారు.

### ప్రస్తుత శత్రుత్వ పరిస్థితి

భారత, పాకిస్థాన్‌ల మధ్య శత్రుత్వం, విరోదంలకు మీడియా ఆజ్యం పోస్తున్నది. గోరంతకు కొండంతగా చేసి చూపిస్తున్నది. దీనివల్ల ఇరు పక్షాల వైపు వివేచన తగ్గిపోతున్నది. దీంతో సామాన్య ప్రజలు శాశ్వత సవాళ్లవైపు దృష్టిసారించలేకపోతున్నారు. ఎవరైనా ఈ ఉద్రిక్తతలపైన మాట్లాడితే వారిని జాతి వ్యతిరేకులుగా దైవదూషణకు పాల్పడే వ్యక్తులుగా చిత్రీకరిస్తున్నారు.

### అవసరం

ఇలాంటి పరిస్థితిలో సమాజంలో అన్ని సంస్థలు, అన్ని వర్గాలు ప్రజలు ముందుకు ఇంటి యుద్ధోన్మాదాన్ని ఖండించాల్సి వుంది. ఇరుదేశాల ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ముఖ్యంగా పేద ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు. దీంతోపాటు ఆర్థిక వ్యవస్థపైన వ్యతిరేక ప్రభావం పడుతున్నది. లక్షలాది మంది ఇంకా దారిద్ర్యరేకకు దిగువనే జీవించాల్సి వస్తుంది.

### యుధ్ధాన్ని వ్యతిరేకించడం, శాంతిని అభివృద్ధిని కోరడం జాతి వ్యతిరేకమా?

పేద దేశాలైన భారత్, పాకిసాన్ట్‌లు పెద్ద ఎత్తున రక్షణవ్యయం చేసున్నాయని ప్రపంచమంతా తెలిసిందే ప్రస్తుతం పాకిస్థాన్‌లో జనాభా 20 కోట్లు ఉండగా భారత్‌లో 120 కోట్లుంది. పాకిస్థాన్ 21 శాతం ప్రజలు, భారత్‌లో 22.6 శాతం ప్రజలు రోజుకు రూ. 80లు (1.25 డాలర్లు) కంటే తక్కువ సంపాదనతో జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమతితి మానవాభివృద్ధి కార్యక్రమాల సూచి తెలిపింది. అయినప్పటికీ ఇరుదేశాలు రక్షణవ్యయాన్ని పెంచుకుంటూ పోతున్నాయి. ముఖ్యంగా 1998–2010 మధ్యకాలంలో భారత రక్షణ వ్యయం 20 బిలియన్ డాలర్ల నుంచి 45 బిలియన్ డాలర్లకు పెరిగింది. అలాగే పాకిస్థాన్ రక్షణవ్యయం సైతం 5 బిలియన్ డాలర్ల నుంచి మరికొంత పెరిగింది.

దీని ఫలితంగా 2012లో భారత్ స్థూల జాతీయోత్పత్తిలో 2.5శాతం, పాకిస్థాన్ 3.4శాతం రక్షణపై వెచ్చించాయి. మరోవైపు 2014లో భారత్ ఆరోగ్య రంగానికి కేవలం 1.4 శాతం పాకిస్థాన్ 0.9 శాతం కంటే తక్కువ వెచ్చించాయి.

ఎప్పుడైనా ఇరుదేశాల మధ్య సంబంధాలు కాస్త మెరుగవుతున్నాయనుకుంటే కొన్ని అడ్డంకులు ఏర్పడుతూనే ఉన్నాయి. అలాంటి సందర్భాల్లో యుద్ధోన్మాద ప్రకటనలు మొదలుకొని తీవ్రవాద దాడుల వరకు సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వీటికి సాంప్రదాయక ప్రతిస్పందన ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలను కోరుకునేవారికి ఊతంగా మారుతున్నాయి.

ఈ సమస్య కేవలం ఆర్థికమైనది మాత్రమేకాక నైతిక రాజకీయమైనదిగా కూడా చూడాలి. కాగా ఇరుదేశాల రక్షణ వ్యయం స్థిరంగా పెరిగిపోతున్నది. ఆరోగ్యం, విద్య దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలకు రెండు దేశాలు కేటాయించాల్సిన బడ్జెట్ నిధులను తగ్గించేస్తున్నాయి.

కనుక భారత్, పాకిస్థాన్ ప్రజలు భారత ఉపఖండంలో శాంతి నెలకొనేలా తీర్మానించాలి.

**ఇరుదేశాలు శాంతికై ఈ క్రింది కార్యక్రమాలు చర్యలు చేపట్టేలా డిమాండు చేయాలి.**

1. ఏ విషయంలోనైనా భారత్, పాకిస్థాన్‌ల మధ్య నిరంతరం, నిరాటంకంగా చర్చలు కొనసాగేలా సంస్థాగత ఛట్రాన్ని రూపొందించాలి. చర్చలు నిరవధికంగా, నిరాటంకంగా జరిగేలా చూడాలి.

2. అంతర్జాతీయ బహుళ పక్ష వేదికలపైన ఇరుదేశాల రాజకీయ నాయకులు దౌత్యవేత్తలు, సివిల్‌సర్వెంట్లు చర్చలు జరిపేలా చూడాలి.

3. కాశ్మీర్ ప్రజల జీవితాలు, ఆశలను అన్నింటికన్నా ప్రధానమైనవిగా గుర్తించి కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించాలి. ఇందుకు అన్నిపక్షాలతో నిరాంటక చర్చలు జరపాలి.

4. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన 2003 కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలి.

5. ప్రభుత్వేతర లేక వేర్పాటు ఉద్యమాలు సహా పరోక్ష యుద్ధాలు, రాజ్యహింస, మానవ హక్కుల ఉల్లంఘన, సీమాంతర ఉగ్రవాదం, ఒకరిపట్ల మరొకరి విచ్ఛిన్నకర కార్యకలాపాలను త్యజించాలి.

6. ప్రజల మధ్య సంబంధాలు నెలకొనడానికి అన్నిరకాల ఆంక్షలను ఎత్తివేయాలి. ఇరుదేశాలలోని ప్రజల ఎదుర్కొంటున్న వివక్ష వీసా ఆంక్షలను ఎత్తివేయాలి. ఇది భారత్, పాకిస్థాన్‌ల మధ్య వీసా రహిత పర్యటనలకు అనుకూలంగా మారేలా చూడాలి.

7. భారత్, పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక, క్రీడల ఇచ్చిపుచ్చుకోవడాలు పెంపొందించాలి.

మీడియా సంస్థలు సిద్ధాంతాలకు కట్టుబడి నిష్పాక్షిక రిపోర్టింగ్ చేసేలా చూస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము. సైనికీకరణ పెంచే చర్చలను ఇరుదేశాల మీడియా సంస్తలు ఆపేసేలా చూస్తాము. ద్వేష పూరిత ప్రసంగాలు ఆపేలా, ప్రజల మధ్య ఉద్రిక్తతలను ఆపేలా బాధ్యతాయుతంగా మసలుకుంటాము.

ఈ డిమాండ్ల తీర్మానాన్ని భారత్ పాకిస్థాన్ ప్రజలు, శాంతిని కోరుకునే గ్రూపు రూపొందించింది. ఇప్పటికే భారత్, పాకిస్థాన్‌లోని వివిధ రంగాలకు చెందిన అనగా పదవీ విరమణచేసిన సైనిక సిబ్బంది. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, చరిత్రకారులు, మానవహక్కుల కార్యకర్తలు, సంగీతకారులు, గాయకులు, కవులు, రచయితలు వంటి తొమ్మిది వందల మంది ప్రముఖల నుంచి దీనికి ఆమోదం లభించింది.

భారత్, పాకిస్థాన్‌లోని అనేక నెట్‌వర్క్‌లు, సంస్థలు, ఇతర దేశాలలోని భారత్, పాకిస్థాన్ సొహార భాగస్వాములు అనేక నగరాల్లో పట్టణాల్లో, గ్రామాల్లో ఇప్పటికీ ఎప్పటికీ శాంతి అనే ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ ప్రచారోద్యమాన్ని నిర్వహించిన అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామలలో సంయుక్త సంతకాల ప్రచారం చేపడుతున్నారు. ఇప్పటికీ ఎప్పటికీ శాంతి అనే ప్రచారోద్యమాన్ని భారత్ పాకిస్థాన్‌లోని ప్రజలు పెద్దసంఖ్యలో నిర్వహించాలని మేము కోరుకుంటున్నాము.

ఈ సంతకాల ఉద్యమంతోపాటుగా కొన్ని కార్యక్రమాలు, ప్రతిపాదిత కార్యక్రలాపాలు వివిధ భాగస్వామ్య సంస్థలతో నిర్వహించడం జరుగుతుంది. అవి : పాఠశాలలు, కళాశాలలో భారత్ మరియు పాకిస్థాన్‌ను సంబంధాలపై ఉపన్యాసాలు, కవి సమ్మేళనాలు / ముషాయిరాలు, ఫిలింఫెస్టివల్ పరస్పర ప్రార్థన సమావేశాలు, ర్యాలీలు, మారథాన్లు రాజకీయపార్టీలు, ఎన్నికైన ప్రతినిధుల వద్దకు వెళ్ళడం వంటివి.

శాంతికి చోటు కల్పించేలా, మన దేశాలు మానవాళిని పరిరక్షించేలా దయచేసి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం / ప్రాయోజితం చేయండి.

---

*Contacts for :* **Peace Now and Forever Campaign Between India and Pakistan**
***India :*** Please Post all Signature Campaign Forms to : Aaghaz e Dosti, G-201, Kaveri Apartments, Plot 4, Sector-6, Dwarka New Delhi 110075
***Secretariat :*** COVA # 18-13-8/A/508/B, Bandlaguda, Chandrayangutta, Hyderabad, PIN: 500 005, Telangana State, INDIA. Phone :0091 40 24442984, Fax : 0091 40 24444527
Mobile: 09346238430, E-mail : covanetwork@gmail.com; URL:www.covanetwork.org
***Pakistan :*** Please Post all Signature Campaign Forms to :
Aurat Foundation, D.3/1, block 7, KDA scheme 5, Clifton, Karachi, Pakistan.
***Secretariat :*** PILER Centre ST-001, Sector X, Sub Sector V, Gulshan e Maymar, Karachi Sindh 74900 Pakistan. Email: piler@cyber.net.pk
Phones : +92 213 635 114 5/7, +92 213 635 035 4
**Email Address for the Peace Now Campaign: peacenowcampaign@gmail.com**